# పున్నమి వెన్నెల రాత్రి

అడల్ట్స్ ఓన్లీ కథ!

**సుగంధ శ్రీనివాస్**

అందరూ అదోలా నవ్వుతున్నారు. అమ్మ కూడా. ఏం జరగబోతోందో అందరికీ తెలుసు. జరిగేదానికి ఇంతగా పబ్లిసిటీ ఇవ్వడం మాత్రం బాగాలేదు. నాన్నమ్మ దగ్గరికొచ్చి చెప్పవలసిన దానికంటే ఎక్కువే చెప్పింది. ఇక వదినల అల్లరి చెప్పతరం కాదు. మాటలతో, చేష్టలతో వేడెక్కిన శరీరం తలుపు దగ్గరికొచ్చాక చిన్న వదిన పెట్టుకున్న ముద్దుతో సెగలు కక్కేట్లు అయింది.

మెల్లగా గదిలోకి నడిచాను.

★ ★ ★

చిన్నన్నయ్య పెళ్ళిలో చూశానతనిని.


ఆడవాళ్ళు కూడా అసూయపడే సౌకుమార్యం, నీలి కళ్ళు, నిగారింపు బుగ్గలు, చిన్న సన్నని పెదాలు వాటిపై వంచిన ధనస్సులా మీసం. అందగాడే!

నా కళ్ళు ఆయన్ను చూస్తున్నట్టు తన కళ్ళు గుర్తుపట్టాయ్. మనసు నా మాట వినక పదేపదే చూడమంటోంది. చూసినప్పుడల్లా తనకి దొరికిపోతూనే ఉన్నా. అతని చూపులో మాత్రం ఏ 'భావం' ఒలికించడం లేదు.

సాయంత్రం అప్పగింతల సమయంలో మంగళహారతితో అన్నయ్య ప్రక్కన ఉండడం చూశాడు. బయలుదేరే సమయానికి అన్నయ్య షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి వచ్చాడు. ''ఆల్‌ది బెస్ట్ బావా!'' అంటూ నన్ను క్రీగంట చూశాడు.

ఆయన కొత్త వదిన పెదనాన్న కొడుకని, నెలకు పది వేలు సంపాదించే ఉద్యోగమొకటి వెలగబెడుతున్నాడని పెళ్ళి మాత్రం కాలేదని తెల్సింది. నెల గడవక ముందే ఇంటి ముందు వాలాడు వాళ్ళమ్మ నాన్నలతో పెళ్ళిచూపులకని.

మా 'చూపుల' సంగతి ఎవరు కనిపెట్టకున్నా కొత్త వదిన కనిపెట్టేసింది. ఇటువైపు అటువైపు చెప్పేసి చివరికి పెళ్ళిచూపులకి కూడా రాయబారం చేసింది. మేం ఏమీ చేయలేక తలూపాం. కానీ పెళ్ళి మాత్రం మరో సంవత్సరానికని వాయిదా వేశారు నా పీజీ ఆగుతుందని.



ఆ పెళ్ళి ఇప్పుడయింది. ఇద్దరం శోభనం గదిలో ఉన్నాం.

★ ★ ★

రమ్మన్నట్టు తల ఊపాడు. వణుకుతున్న శరీరంతో వెళ్ళి కూర్చున్నాను ప్రక్కనే. ''నిశ్చల! ఎంత బాగుందీ నీ పేరు నీలాగే. మన పరిచయం సంవత్సరమంతా ప్రణయంగా ఇప్పుడు పరిణయంగా, ఎలా ఉంది?'' అంటూ తలను క్రిందికేసి చూస్తున్న నా ముఖంలోకి చూస్తున్నాడు.

ఈ సంవత్సరకాలంలోని ప్రతిరోజునూ తన జ్ఞాపకంతోనే గడపడం ఎప్పుడో ఒకసారి వచ్చే తన ఫోన్‌కాల్ చిన్నవదిన అల్లరితో నన్ను సిగ్గుతో

కుంచించుకునేలా చేసేది.

''నిన్నెంతగా నేను ప్రేమించానంటే అపురూపంగా. నీ తనువులోని ప్రతి అణువు నాదనుకుని నువ్వంతా నేననుకుని. అలాంటి నిన్ను ఏమీ చేయ బుద్ధేయడం లేదు. దాని గురించే ఇందాకట్నుంచీ ఆలోచిస్తున్నాను'' అంటూ భుజాల మీద చేతు లేసి తనవైపు తిప్పుకున్నాడు.

సిగ్గు, ఆశ్చర్యం రెండూ ప్రత్యక్షమయ్యాయి ఆ మాటలకి. 'ఏంటి? ఈయన మాటలు. తొలి రాత్రి 'ఎలాగో' అని ఆలోచిస్తారుగానీ... ఇదేంటి' అనుకున్నాను.

''ఏం మాట్లాడవేంటి కొత్తదానిలా?'' అంటూ నా ముంగురులు సవరిస్తున్నాడు.

ముసిముసిగా నవ్వుతూ ''అబ్బా! ఏం చెప్పడం మీరలా చూస్తూంటేనే?'' అన్నాను.

''మీరేంటి? ప్రమోషనా? నాకవసరంలేదు. నువ్వను చాలు'' అరికాళ్లకు చెక్కిలిగింతలు పెడుతూ అన్నాడు.

కాళ్లను దగ్గరికి లాక్కుని నవ్వాను. ''సరే! ఈ రాత్రేం చేద్దాం'' అని అడుగుతుండగా ''నీ ఒడిలో నేను. నీవు నా ఒడిలో. అలా కబుర్లు చెప్పుకుంటూ ఈ రాత్రిని నిద్ర పుచ్చుదాం.'' అన్నాడు.

'ఇలాగని ముందే చెబితే ఇంత టెన్షన్ పడేదాన్ని కాదుకదా! అయినా నీకు 'మూడ్' ఎందుకు రావడంలేదు' లోలోన అనుకున్నాను.

ఏదో చెబుతున్నాడు. నేనేదో వింటున్నాను. అలాగే నిద్రకమ్మేసింది ఇద్దరిని.

తెల్లారింది. గుచ్చిగుచ్చి చూసే చూపులు, ఆ వంకరటింకర నవ్వులు, అర్థం కాని గుసగుసలు. ఎందుకంత మల్లగుల్లాలు పడుతున్నారనిపించింది. అడిగినవారికి అడిగినట్లు తలను 'కుంభకోణం' నిండే విధంగా తిప్పుతూనే ఉన్నాను ఆ రోజంతా.

★ ★ ★

పెళ్లికని పెట్టిన సెలవులైపోయాయని ఇలా హడావిడిగా లాక్కొచ్చినంత పనిచేశాడు. మనసులో ఓ మూల ఆ కోరిక పీకుతూనే ఉంది. నన్నంత పవిత్రంగా ప్రేమిస్తే 'భోజనం' చెయ్యకమానె కనీసం 'టిఫిన్' అయినా చెయ్యొచ్చుగా.

''ఇదే ఇల్లు'' అన్నాడు బైక్ స్లో చేస్తూ. ఇంట్లో ఉండవలసిన సామానంతా మొదటే తెచ్చివేశారు. నేను డెకరేట్ చేసుకోవాలిక.

''సాయంత్రం తొందరగానే వచ్చేస్తా'' అని మళ్లీ గుర్రమెక్కాడు.

'ఊఁ..వారంరోజులు ప్రక్కనే ఉండి బిజీగా ఉంచావు. ఇప్పుడు తొం..ద...ర..గా వచ్చి ఏం చేస్తావు?' మనసు గొణిగింది.

ఈ పెద్దవాళ్లకుండద్దు బుద్ధి. చిన్నపిల్లను... అంతంత విషయాలు చెప్పి ఆ రుమల వాసనలు విప్పి ఇలా నన్ను బేజార్ చేశారు. అవన్నీ వినకున్నా బావుండు. ఈయనగారేమో నన్ను కేవలం ప్రేమిస్తాడట. ఎన్ని సెగలు..ఇవి ఎలా ఆగుతాయి?

వెంటతెచ్చిన టిఫిన్ తినేసి ఇల్లంతా నీట్‌గా సర్దుకున్నాను. మరింక ఏం చేయడం, టీవీ లేదు..రాదు. అది ఇడియట్ బాక్సట. మా వాళ్ళు పంపిస్తానన్నా వద్దన్నాడు ముద్దపప్పు.

ఇల్లంతా కలియ తిరుగుతున్నాను. ఓనర్ వాళ్ళు కూడా ఉండరు. 'అవును బెడ్‌రూంలో ఉన్న బీరువాలో ఏముంది. అది నేను చూడలేదు' అనుకుంటూ వెళ్లాను. కీస్ కూడా దొరికాయి. అబ్బో! పుస్తకాల పురుగూ అనుకుంటూ మొత్తం చూస్తున్నాను. ఏవో నవలలు, కొన్ని ఇంగ్లీష్ పుస్తకాలు. ఇదో చిన్న లైబ్రరీ అన్నమాట. వెదుకుతున్నట్లు కదిలే చేతులు ఆగిపోయాయి. ఆ పుస్తకంపై కళ్ళు అతుక్కున్నట్లు నిలిచిపోయాయి.

మొత్తం చదవడం పూర్తయ్యింది. 'అమ్మో! ఎంత పెద్ద దొంగ తనకి అన్నీ తెల్సియితే! మరలా ఏం తెలీనట్లు ఉండిపోతున్నాడేమిటి?' అనుకుంటూ ఆ 'కామసూత్ర' పుస్తకాన్ని బీరువాలో పెట్టేశాను.

ఒంట్లో నుండి వేడి సెగలు. కళ్ళు మైకంతో నిండినట్లు. స్నానం చేద్దామని బాత్‌రూంలో దూరా.

చీర చుట్టుకుని బయటకి రాగానే తలుపు చప్పుడు. ఆఫీస్ నుండి వచ్చాడేమో. గబగబా చీర కట్టుకుని తల వెంట్రుకల్ని అలాగే వదిలి తలుపు తీశా.

ఎదురుగా తనే ప్రణయ్. ఇంతకు ముందెన్నడూ నన్ను చూడనట్లు తదేకంగా చూస్తూ ''స్నానం చేస్తున్నావా? పది నిముషాలైంది'' అన్నాడు.

చిరునవ్వు బదులిచ్చి లోనికి రమ్మన్నట్లు ప్రక్కకి జరిగా.

కాఫీతో సిద్ధంగా ఎదురుచూస్తూంటే స్నానం చేసి ముసిముసిగా నవ్వుకుంటూ వస్తున్నాడు.

''ఎందుకు నవ్వుతున్నావ్?'' అన్నాను ఉడికిపోతూ.

''ఏం? నవ్వకూడదా?''

''నాకూ చెప్పొచ్చుగా''

''ఇందాక నువ్వు స్నానం చేసినప్పుడు రాసుకున్న సబ్బు సాండల్ కాదు. పక్కనున్న డిటర్జెంట్'' అన్నాడు చిలిపిగా.

నాకొక్కసారిగా అవమానమనిపించి ''అబద్ధం'' అన్నాను చూపుడువేలు చూపిస్తూ. అసలే మనసు అదుపుతప్పి ఉంది. ఇంకా ఇలా ఏడిపించడం తగదనిపించింది.

''నమ్మలేదు కదా అయితే రా!'' అంటూ చేయి పట్టుకుని బాత్‌రూంలోకి తీసుకుపోయి చూపించాడు. అవుననిపించేట్లు అక్కడి దృశ్యం.

## సంగీతానందం

**సినిమా ఇండస్ట్రీలో అదృష్టం రావాలంటే పేర్లు మార్చుకోవాల్సిందేనా? అవునంటున్నారు చాలామంది తారలు. రెండుసార్లు పేర్లు మార్చుకుని ఇప్పుడు సంగీతగా వెండితెరమీద హిట్‌లు కొడుతున్న ఈ అందాలభామ ఎంతో ఆనందంతో ఉంది. అగ్రశ్రేణి హీరోకి జంటగా నటించాలని కోరుకున్న సంగీతకి ఆ కోరిక ఇప్పుడు ఆదిత్య ప్రొడక్షన్స్ చిత్రంతో తీరబోతోంది. ఆ సినిమాలో బాలకృష్ణ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఖడ్గం', 'పెళ్లాం ఊరెళితే' సినిమాలతో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న సంగీత పేరు మార్పే తన అదృష్టాన్ని మార్చేసిందంటోంది. ముందుముందు మరింతమంది అగ్రహీరోలతో నటించాలని కోరుకుంటున్న సంగీత ఈమధ్య గ్లామర్‌గా కన్పిస్తోంది.**



బయటికి వస్తున్న నన్ను అలాగే ఆపి గోడకి అదిమి రెండుచేతులు ప్రక్కలకి వేసి ''అంతేకాదు. నువ్వీ రోజు బ్రా వేసుకోలేదు'' అని గుసగుసగా అంటూ ఇంద్రజాలం చేస్తున్నట్టు బయటికి తీసి చూపించాడు.

చచ్చేంత సిగ్గనిపించింది. ''అయ్యో! మరిచిపోయి ఇక్కడే ఒదిలేశా'' అంటూ నాలుక్కొరుచుకున్నాను.

''మరి నేను స్నానం చేయించి వేయనా ఇది'' అన్నాడు ఒక కన్ను మూసి. ఒళ్ళుపై జల్లు కురిసినట్లు పులకరించింది.

''అక్కర్లేదు'' అంటూ విడిపించుకోవడానికి ప్రయత్నించా. లాభం లేదు. తన ముక్కుపుటాల నుండి వెచ్చటిగాలి నా ముఖాన్ని తాకుతోంది. ఆ కళ్ళు నన్నెక్కడెక్కడో తడుముతున్నాయి. చటుక్కున చేతులమధ్య నుండి దూరి బయటికి వచ్చేశా.

''ఇంత పరధ్యానం ఎందుకో?'' అన్నాడు వెనకాలే వస్తూ.

'అంతా నీ ధ్యానమే. పట్టించుకుంటేగా?' అనుకున్నాను.

కాసేపటికి ''ఏం వర్ల్డ్ ఆఫ్ ఎకానమీ పాటిస్తున్నావా?'' అన్నాడు తల దువ్వుకుంటున్న నా దగ్గరికొచ్చి.

'అబ్బా! అర్థంకాకుండా చంపుకుతింటూ, వారం రోజులనుండి నా ప్రాణం తీస్తూ, ఇంకా ఆ మాటలు చూడు' అనుకున్నాను.

కొంగుకు కట్టుకున్న బొంగరమల్లే నా చుట్టే తిరుగుతున్నాడు. నాకు 'ఎందుకో' అర్థంకాలేదు. చంద్రుడు ఇంకా రాలేదు అందుకేనేమో చుక్కలు లెక్కకు మించి కనబడుతున్నాయి.

★ ★ ★

చల్లనిగాలి అల్లరిగా వీస్తోంది. మళ్ళీ స్నానం చేసి వంటింట్లోకి వెళ్ళిన నన్ను అలా గుమ్మానికి ఒరిగి ఎప్పట్నుంచి చూస్తున్నాడో.

''డాబా పైకి రా'' అంటూ వెళ్ళాడు.

అన్నీ తనే తీసుకెళ్ళి సరిగా పరిచాడు. నా పని ముగించుకుని వెళ్ళేసరికి శేషతల్పంపైన విష్ణుమూర్తిలా దిండుపై చేతినాన్చి మెట్లవైపే చూస్తున్నాడు.

నా మువ్వల పట్టీలు ఒక రకమైన శబ్దం చేస్తున్నట్లు, ఆ నిశ్శబ్దంలో మనోహరంగా- ఏదో ఎక్కడో ఎందుకో... 'అదే' రకమైన ఆత్రుత.

తలెత్తిచూసి ''రా'' అన్నాడు.

రెండు నిమిషాలేమీ మాట్లాడలేదు. అతని గుండేమోగానీ నాది మాత్రం అదిరదిరి పడుతోంది. అలా ఆపుకుంటూ శ్వాస తీసుకుంటుంటే నా పరువాలు అలలు అలలుగా ఎగసిపడుతున్నట్లుగా స్పష్టంగా నాకే కనబడుతోంది ఆ దృశ్యం.

నా భుజం మీద తన గెడ్డాన్ని ఆన్చి నడుము చుట్టూ చేతులేశాడు. ఊపిరి ఆపాను. కొంచెం కొంచెం పీల్చుకుంటూ వదులుతూ, ఏం చేయాలో తెలీక.

ఈ కాస్తంత స్పర్శకే జలదరింపు వరదలో కొట్టుకుపోతోంది తనువు ఇక మిగతా.. ఆలోచించలేకపోయాను.

'అవునూ. ఏమైందీరోజు. తాకనే తాకని వాడు ఏకంగా చుట్టేశాడు' అనుకుంటుండగా నా ముఖాన్ని తనవైపు తిప్పుకుని

''స్వాతి.. ఓడిపోయింది'' అన్నాడు.

నాకర్థంకాక తలపైకెత్తి చూశా.

''నిన్ను చాలా ఇబ్బందిపెట్టాను కదూ. అసలు మన శోభనం రోజే నిన్ను ఆరగించేవాడిని. మీ కజిన్ స్వాతి, అదే 'బుజ్జీ' అని పిలుస్తారే ఆవిడ'' ఆగాడు.

ఎందుకాపాడని ప్రశ్నార్థకంగా చూశాను.

''నేను వారంరోజులపాటు నీ ప్రక్కనే ఉన్నా నిన్ను ఏమీ చేయొద్దని, అసలు తాకొద్దని ఒకవేళ ఏదైనా జరిగితే నేను ఓడిపోయినట్లని. మొదట 'ఉహూ' అన్నాను. మీ మగవాళ్ళు కేవలం సెక్స్‌కే ప్రాముఖ్యతనిస్తారు. ఆ ఆత్రుత, తమకం, విరహం చిన్నచిన్న స్పర్శలనసలు ఏమాత్రం పట్టించుకోరని దెప్పిపొడిచింది. మగవాళ్ళనంతగా అవమానపరుస్తుంటే ఎలా ఊరుకుంటారు. ఒప్పేసుకున్నాను''

కళ్లింత చేసుకుని అలాగే చూస్తున్నాను.

''నా స్థితప్రజ్ఞతే గెలిచింది. తానోడితే మీ చెల్లెలు నాకేమిస్తానందో తెల్సా. అబ్బో! చెప్పను. కొంపలంటుకుంటాయి'' అంటూ అల్లరిగా నవ్వుతున్నాడు.

ఒక్కసారిగా మీదపడి గుండెలపై పిడికిళ్ళతో కొడుతూ ''ఎందుకింత చిత్రహింస పెట్టావ్. నేనంతగా తల్లడిల్లిపోయానో తెల్సా?'' అన్నాను.

''ఏయ్! ఆగు. అక్కడ నువ్వేకదా ఉన్నావ్. దెబ్బ తగిలేది నీకే'' అని చేతులు పట్టుకుని ఆపాడు.

''నిన్నిలాగే చూస్తూ నీ అపురూప సౌందర్యం కన్నులతో జుర్రుకుంటూ జీవితాంతం ఉండాలన్పిస్తోంది. అలా ఉండనా మరి?'' అనడిగాడు.

''దొంగ, నేనూరుకుంటానా? నిన్నూ..'' అంటూ తన తలను ఒక్కసారిగా నా గుండెలకదుముకున్నాను. ఊపిరాడక గింజుకుంటున్నాడు.

''ఇప్పుడు మాట్లాడు. స్వాతి నీకేమిస్తానందో చెప్పు'' అంటూ ఓ చెవిని నా పెదాల మధ్య బిగించి ఇంకాస్త గట్టిగా అదుముకున్నాడు.

తలనటూ ఇటూ విదిలిస్తూ ఎలాగ విడిపించుకోవాలో తెలియక సతమతమవుతున్నాడు. పాపమనిపించి వదిలేశా.

''చంపావు కదే!'' ఆయాసపడుతూ అన్నాడు త్వరత్వరగా ఊపిరి తీసుకుంటూ. నేను నవ్వుతున్నాను.

''చెప్పు ఏమిస్తానందది'' మరోసారి రెట్టించా.

''చెప్పను పో'' అన్నాడు అలిగినట్లు తల ప్రక్కకు తిప్పుకుని.

''చెప్పవా. అయితే ..'' అంటూ మరోసారి కౌగిట్లో బంధించబోయా.

''ఆగాగు నువ్వేమనుకుంటున్నావో చెబితే..'' అన్నాడు.

''నేనేం అనుకోవడంలేదు''

''అంతా అబద్ధం. తనెక్కడ నన్ను లాక్కుపోతుందో అని నీకు గుబులుగా లేదూ?'' అన్నాడు కళ్ళు తిప్పుతూ.

''అంతలేదు. ఇస్తేగిస్తే నీ అందానికి పడిపోయి నీకో తియ్యటి ముద్దిస్తుంది కాబోలు. అంతకంటే నీకేం ఛాన్స్ లేదు. దానికో అమాయకుడున్నాడు వాడికి అన్యాయం చేయదులే'' అన్నాను నమ్మకంగా.

''ఓ పిచ్చిపిల్లా...ఆ ముద్దు కూడా నాకొద్దుగానీ విను. నువ్వు చిన్నప్పుడు బట్టలు లేకుండా దిగిన 'బర్త్‌డే' ఫొటో ఒకటి ఉందటగా అదే...'' అన్నాడు చిలిపిగా నవ్వుతూ.

''అయ్యో! ఆ ఫొటో దాని దగ్గరికెలా వెళ్లింది. ప్లీజ్... వద్దు'' అన్నాను నాన్నమ్మను మనసులో తిట్టుకుంటూ. తనే అలా తీయించిందట.

''అయితే సరే. నువ్వు నాకేం ఇస్తావ్ మరి?'' అన్నాడు.

నేను మౌనంగా తల వాల్చేశా ఇప్పటిదాకా ఉన్న ఉబలాటం ఎక్కడికెళ్లిందో. మాటలు రానట్టుగా ఉండిపోయాను.

''నన్ను ఉక్కిరిబిక్కిరి అయ్యేట్టు చేస్తావా...నిన్నూ'' అంటూ నా రెండు చేతులూ కదలకుండా పట్టుకుని మీదికి రాబోతున్నాడు.

నా కళ్ళు బెదురుతున్నాయి. నా ఊపిరి ఆగి ఆగి వస్తోంది. నా పమిట దూరమై జారిపోయింది. అలా అణచినట్లు హత్తుకుంటూ ఒక్కోటి కొల్లగొడుతూ తన నిలువుదోపిడీ మొదలుపెట్టాడు.

''అయ్యో! లైట్...'' అన్నాను ఆత్రుతగా.

''అది ఆర్పేసేదైతే ఆర్పేసుకో'' అంటూ పెదాలు మూశాడు తన పెదవులతో- అవీ సులభంగానే దొరికిపోయాయి.

ఓసారి పైకి చూశాను. నెలరాజు. ఏమాత్రం సిగ్గుపడకుండా మమ్మల్నే చూస్తున్నాడు. ఎప్పుడొచ్చాడో ఏమో! చుక్కలన్నీ ప్రక్కకి తప్పుకున్నాయి.

తప్పదుగా నేనైనా కళ్ళు మూసుకోవాలని దోసిలితో మూసుకోబోతుండగా చేతులు నా మాట వినకుండా తననే అల్లుకున్నాయ్ చిత్రంగా.

☆